## పోలీసుల ఫ్లాగ్ మార్చ్




అశ్వాపురం, నవంబర్ 16: మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు పర్యవేక్షణలో అశ్వాపురం సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం మండలంలోని మొండికుంట నుంచి మల్లెలమడుగు, రామచంద్రాపురం, నెల్లిపాకబంజరు మీదుగా ఆనందపురం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఏడూళ్ల బయ్యారం సీఐ శివప్రసాద్, అశ్వాపురం, కరకగూడెం, ఏడూళ్లబయ్యారం ఎస్సైలు సురేష్, రాజారామ్, సురేష్, ఏఎస్సై రాంకీయాదవ్ పాల్గొన్నారు.

## రేగా సుధారాణి పరామర్శ



కొమరమ్మను పరామర్శిస్తున్న సుధారాణి

మణుగూరు టౌన్, నవంబర్ 16: మండలంలోని రామానుజవరం గ్రామస్తురాలు బొడ్డుపల్లి కొమరమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఆమెను గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి పరామర్శించారు. ఆదుకుంటానని, అధైర్య పడవద్దని హామీ ఇచ్చారు.

## ఎన్నికల ఖర్చుల వివరాలను సమర్పించాలి

సారపాక, నవంబర్ 16: అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను నిర్ణీత నమూనాలో మణుగూరులోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల వ్యయ ఖర్చులను మూడు దఫాలుగా సమర్పించాలని పేర్కొన్నారు. మొదటి విడత 19న, రెండో విడత 23న, మూడో విడత 28న ఉదయం 10.00 నుంచి సాయంత్రం 5.00 గంటల లోపు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల పరిశీలకులకు సమర్పించాలని కోరారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

మధిర, నవంబర్ 16: ఈ నెల 21న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగసభకు 50 వేల మందిని సమీకరించాలని మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్నారు. మధిర బీఆర్ఎస్ కార్యాలయంలో ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అధ్యక్షతన గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలోని మండలాల నుంచి భారీ జనసమీకరణకు నాయకులు కృషి చేయాలన్నారు. 21న ఉదయం 11 గంటలకు సీఎం కేసీఆర్ బహిరంగసభ ఉంటుందని, వచ్చిన కార్యకర్తలకు, నాయకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బాధ్యతగా తీసుకొచ్చి తీసుకెళ్లాలన్నారు. ఈ సభతో మధిరకు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చూడాలని సీఎం కేసీఆర్ ఈ సభను చూసి విజయం ఖాయమైందని చెప్పేలా జనాన్ని తరలించాలన్నారు. సమావేశంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మధిర ఏఎంసీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, జడ్పీటీసీలు శీలం కవిత, కిశోర్, ఎంపీపీ దేవరకొండ శిరీష తదితరులు పాల్గొన్నారు.



అశ్వాపురం: పార్టీలో చేరిన వారితో రేగా కాంతారావు



బూర్గంపహాడ్: దళితబంధుపై ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## రేగా కాంతారావు గెలుపు...

# అభివృద్ధికి మలుపు

### బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోనేరు చిన్ని



మాట్లాడుతున్న కోనేరు చిన్ని

అశ్వాపురం, నవంబర్ 16: రేగా కాంతారావు గెలుపు.. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి మలుపుగా మారాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ కోనేరు చిన్ని అన్నారు. ఆయన గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రూ.400కే గ్యాస్ కావాలన్నా, మహిళలకు ప్రతి నెలా రూ.3వేలు కావాలన్నా, ఎకరానికి రూ.16వేల రైతుబంధు రావాలన్నా, రైతుబీమా అందాలన్నా, దళితబంధు కొనసాగాలన్నా కారు గుర్తుకు ఓటేయాలని అన్నారు. నాయకులు కందుల కృష్ణార్జునరావు, భూక్యా చందూలాల్, గోపిరెడ్డి, గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రేగా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

అశ్వాపురం, నవంబర్ 16: మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నుంచి 60 కుటుంబాల వారు కమటం యల్లయ్య, శ్యామకూరి సాగర్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై చేరినట్లు వారు చెప్పారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, సర్పంచ్ కోడి కృష్ణవేణి, ఉప సర్పంచ్ చావా వీరరాఘవులు, నాయకులు మామిడి శ్రీనివాస్, కోడి గంగన్న, దాసరి దాసు, ఇసంపల్లి పున్నారావు, మందా హుస్సేన్, కడారి వేణు తదితరులు పాల్గొన్నారు.

### దళిత వాడల్లో విస్తృత ప్రచారం

సారపాక, నవంబర్ 16: పినపాక నియోజకవర్గంలోని దళితులందరికీ దళితబంధు అమలు చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మండలంలోని మోతేపట్టీనగర్, ఇరవెండి, లక్ష్మీపురం, బూర్గంపహాడ్, సారపాక తదితర గ్రామాల్లోని దళిత కాలనీల్లో వారు గురువారం ఇంటింటికీ వెళ్లి, సీఎం హామీ విషయం చెప్పారు. రేగా కాంతారావును గెలిపించాలని కోరారు. బిక్కసాని శ్రీనివాసరావు, వల్లూరిపల్లి వంశీకృష్ణ, గోపిరెడ్డి రమణారెడ్డి, గోనెల నాని, కొనకంచి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 16: మండలంలోని కట్టుమల్లారం పంచాయతీలో దళిత కుటుంబాల సమావేశాన్ని గురువారం బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల శ్రీనివాస్ నిర్వహించారు. నియోజకవర్గంలో దళితబంధు పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చినట్లు చెప్పారు. దళితులంతా కారు గుర్తుకు ఓటేసి, రేగా కాంతారావును గెలిపించాలని కోరారు.

బూర్గంపహాడ్, నవంబర్ 16: దళితబంధుపై సీఎం ఇచ్చిన హామీపై మండలంలోని లక్ష్మీపురం, బూర్గంపహాడ్ అంబేద్కర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్ సిరిపురం స్వప్న, నాయకులు జక్కం సర్వేశ్వరరావు, సాబీర్ పాషా, బొల్లు సాంబ, చెన్నం రవి, విస్సంపల్లి వెంకటేశ్వర్లు, నరహరి, కేసుపాక రామకృష్ణ, బూబమ్మ, బండ్ల తులశమ్మ, తోకల నాగరాజు పాల్గొన్నారు.

ఆళ్ళపల్లి, నవంబర్ 16: దళితులంతా ఏకమై బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని ఆళ్ళపల్లి, మర్కోడు గ్రామాల్లో పార్టీ మండల ఇన్‌చార్జ్ వట్టం రాంబాబు గురువారం ప్రచారం నిర్వహించారు. దళిత కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. రేగా కాంతారావును గెలిపిస్తే జిల్లాలోని అన్ని దళిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున అందుతుందని చెప్పారు. ఎంపీపీ మంజుభార్గవి, సర్పంచ్ శంకర్‌బాబు, నాయకులు రామయ్య, వెంకటేశ్వర్లు, పాయం నరసింహారావు, షేక్ బాబా, ఖయ్యూం, రవికుమార్, ప్రవీణ్, హఫీజ్, సత్యం, ఆరిఫ్, రవి, సమ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 16: రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు గురువారం పట్టణంలోని విఠల్‌రావు నగర్, బాపనకుంట, రాజుపేట, దళిత వాడల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అడపా అప్పారావు, వట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### రేగా పరామర్శ

కరకగూడెం, నవంబర్ 16: మండలంలోని చిరుమళ్ల గ్రామానికి చెందిన చందా వీరయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న విప్ రేగా కాంతారావు బాధితుని ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నాడు. బాధితునికి అండగా ఉంటామని భరసా కల్పించారు.

### జోరుగా ప్రచారం

బూర్గంపహాడ్, నవంబర్ 16: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత గురువారం బూర్గంపహాడ్‌లో జోరుగా ప్రచారం చేశారు. సర్పంచ్ సిరిపురం స్వప్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీష్, అన్వర్‌పాషా, పొడియం ముత్యాలమ్మ, ఎల్లంకి లలిత తదితరులు పాల్గొన్నారు.

### రేగా గెలుపుతోనే అభివృద్ధి

మణుగూరు టౌన్, నవంబర్ 16: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ కోల్ లారీ లోడింగ్, అన్‌లోడింగ్ వర్కర్స్ యూనియన్(బీఆర్‌టీయూ అనుబంధం) కోరింది. పార్టీ స్థానిక కార్యాలయంలో గురువారం యూనియన్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. రేగా గెలుపుతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కత్తి రాము, దర్శినాల శ్రీనివాస్, చందర్, లింగరాజు, యాదగిరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





సారపాక: మోతే పట్టీనగర్ ఎస్సీ కాలనీలో బిక్కసాని శ్రీనివాసరావు, ఇరవెండి ఎస్సీ కాలనీలో వల్లూరిపల్లి వంశీకృష్ణ, లక్ష్మీపురంలో గోపిరెడ్డి రమణారెడ్డి ప్రచారం



సారపాక: బూర్గంపహాడ్ పాండవ బస్తీలో గోనెల ప్రచారం



మణుగూరు టౌన్: ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు



మణుగూరు టౌన్: దళితులతో మాట్లాడుతున్న ఎడ్ల శ్రీనివాస్



మణుగూరు టౌన్: రేగాకు మద్దతుగా 'కోల్' నాయకులు



బూర్గంపహాడ్: మాట్లాడుతున్న కామిరెడ్డి శ్రీలత



ఆళ్లపల్లి: మాట్లాడుతున్న వట్టం రాంబాబు